www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | ఆదివారం 20, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 277 | పేజీలు: 08 | వెల: 5/



## ఇది కేవలం కులగణన డేటా కాదు.. ఇది తెలంగాణ

# మెగా హెల్త్ చెకప్

- రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించాం
- అర్బన్, రూరల్ ఏరియాల మధ్య వ్యత్యాసాలు.. కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలి
- స్వతంత్ర నిపుణుల కమిటీతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఈ సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ నిపుణుల కమిటీ

హైదరాబాద్, జులై 19 (వార్త వేదిక సూర్య): ఇది కేవలం డేటా కాదు. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్. మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించాం. రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుంది. అర్బన్, రూరల్ ఏరియాల మధ్య వ్యత్యాసాలు, ఇందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరుతున్నా. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరుతున్నా. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ 300 పేజీల నివేదికను సమర్పించింది.

ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశ మయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా 2లో..

## తెలంగాణలో జెడ్ స్పీడ్‌తో

# రైల్వేల అభివృద్ధి

- మోదీ వచ్చాక మారుతున్న రైల్వేల రూపురేఖలు
- తెలంగాణలో రైల్వే వ్యవస్థను పడావు పెట్టిన యుపిఏ
- సికింద్రాబాద్ - జోధ్‌పూర్ రైలు ప్రారంభోత్సవంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, జులై 19 (వార్త వేదిక సూర్య): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారు ఎన్నో సంవత్సరాలుగా హైదరాబాద్–జోధ్‌పూర్ మధ్య నేరుగా రైలు సదుపాయం మిగతా 2లో..

## పశుపాలనపైన వర్చువల్

# శిక్షణలు ఇవ్వాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జులై 19 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని వలసదారుల బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు మద్దతుగా “మొబైల్ వలస సహాయ కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లో ప్రారం



భించారు. ఇది ఐక్యరాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ వలస సంస్థ సంయుక్త కార్యచరణగా రూపొందించబడినది.

ఈ మొబైల్ వలస సహాయ కేంద్రం ద్వారా నిజామాబాద్, నారాయణపేట జిల్లాల్లో వలస వెళ్లుతున్న గ్రామీణ కుటుంబాలకు వలసకు ముందు, వలస సమయంలో మరియు తిరిగి వచ్చాక వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత, సేవలు అందించబడతాయి.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.బి.గోపీ, FAOకు చెందిన అగ్రిబిజినెస్ స్పెషలిస్ట్ మిగతా 2లో..



# కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకి తరలించాలి

- కమర్షియల్ టాక్స్, స్టాప్స్ రిజిస్ట్రేషన్, మైన్స్ ఆదాయాల్లో పెరుగుదల
- హౌసింగ్ బోర్డు ఇళ్ళవిక్రయాలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి
- కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, జులై 19 (వార్త వేదిక సూర్య): ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ మిగతా 2లో..



## అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి

# పైలట్‌నే కారణం!

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం
- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు

2లో..



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

- గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

నాగార్జునసాగర్, జులై 19 (వార్త వేదిక సూర్య): తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ మిగతా 2లో..






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకి తరలించాలి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదల పై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7% ఆదాయం పెరుగుదల ఉన్నట్టు అధికారులు మంత్రులకు నివేదించారు.

సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, md tgtdc వల్లూరు క్రాంతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది కేవలం కులగణన డేటా కాదు.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణారావు, సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖముఖ్య కార్యదర్శి ఏ.శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టిఈ సందర్భంగా తమ నివేదికను అందించారు.

**దేశంలోనే మొదటిసారి సామాజిక, ఆర్థిక, కుల సర్వే**

ఈ సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ అని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. తెలంగాణ నిర్వహించిన సర్వే చారిత్రాత్మకమని, ఇది దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్‌గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది.

రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు




కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది.

మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది.

ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సమగ్ర కుల గణన సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42%), ఎస్టీలు 37,08,408 మంది (10.43%),బీసీలు 2,00,37,668 మంది (56.36%), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89%) మంది ఉన్నారు. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది.

సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది.

వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# తెలంగాణలో జెడ్ స్పీడ్‌తో రైల్వేల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కల్పించాలని కోరుతూ వస్తున్నారు. ఈ డిమాండ్ దాదాపు 40 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కోరడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ డిమాండ్‌కు స్పందిస్తూ, సికింద్రా బాద్ నుంచి జోధ్‌పూర్‌కు రోజువారీ నేరుగా రైలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజే స్వయంగా జోధ్‌పూర్ రైలు ప్రారం భోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇది సంతోషకరమైన విషయం.



మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఇప్పటికే కరీంనగర్, వరంగల్, బేగంపేట స్టేషన్లు అభివృద్ధి చేసి ప్రారంభించాం. బేగంపేట రైల్వే స్టేషన్ పూర్తిగా మహిళా సిబ్బందితో నడపడం గర్వించదగిన విషయం. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌లో రైల్వే కోచ్‌లు, రైల్లు, వ్యాగన్లు తయారీకి మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నిర్మాణం ప్రారంభమైంది. ఇది ప్రధాని మోదీ ఆదేశాలతో జరుగుతోంది. పీవీ నరసింహారావు హయాంలో కూడా కోచ్ ఫ్యాక్టరీ కోసం ఉద్యమాలు జరిగాయి. అప్పటి పోరాటాలు నేడు ప్రధాని మోదీ గారి నాయకత్వంలో సాకారం అవుతున్నాయి. తెలంగాణలో అన్ని రైల్వే స్టేషన్లలో విద్యుదీకరణ పూర్తయింది. అలాగే వైఫై సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారు.

నాలుగో రైల్వే టర్మినల్ అయిన చర్లపల్లిలో భూమిపూజ చేసి, నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో ఎయిర్‌పోర్ట్ తరహాలో అభివృద్ధి చేస్తూ నిర్మాణం కొనసాగుతోంది. దీని భూమిపూజ ప్రధాని మోదీ స్వయంగా చేశారు. వచ్చే సంవత్సరం ఈ కొత్త స్టేషన్ పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానుంది. రూ. 350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణం!

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం
- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు

**న్యూఢిల్లీ,జులై 19 (వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా



క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్‌ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఏ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు తీవ్ర ప్రయత్నాలు చేసినట్లుగా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,6004,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

**టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన**

**ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో**

**యాదగిరిగుట్ట,జూలై19(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహా స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ. 5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు



విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ. 3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.

# పశుపాలనపైన వర్చువల్ శిక్షణలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

జగన్మోహన్ రెడ్డి, IOM రాష్ట్ర సమన్వయకర్త జలజ, NWWT అధ్యక్షురాలు సిస్టర్ లిస్సీ జోసఫ్, ప్రాజెక్ట్ అమలు బృందం తదితరులు పాల్గొ న్నారు. డా.గోపీ ఈ సంయుక్త కార్యక్రమ లక్ష్యాలను వివ రించి, జిల్లాల స్థాయి అధికారులతో సమన్వయంగా శిక్షణలు నిర్వహించబోతున్నట్లు మంత్రికి తెలియజేశారు. వలస సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తూ మంత్రి మాట్లాడుతూ "ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, ఎంపిక చేసిన ప్రాంతాల రైతులకు మట్టి పరిక్షలు, సేంద్రీయ వ్యవసాయ విధానాలపై, పశుపాలనపైన వర్చువల్ శిక్షణలు ఇవ్వాలి" అని సూచించారు. ఇకపై ఈ వాహనాల ద్వారా మొబైల్ మట్టి నమూనా పరీక్షలు మరియు పశుసేవల వంటి ఇతర సేవలు కూడా రైతులకు అందించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. UN భాగస్వామ్య సంస్థల కృషిని మంత్రి ప్రశంసించారు.

ఇక వలస వెళ్ళిన కుటుంబాలలో మహిళలు తరచూ ఇంటిలో ఒంటరిగా మిగిలిపోతున్నారు. అటువంటి మహిళలకు గ్రామాల్లోనే సేవలు అందించేందుకు ఈ మొబైల్ వాహనం ఉపయోగపడుతుంది. ఇది వారిని శక్తివంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది." అని మంత్రి అన్నారు.

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

(మొదటి పేజీ తరువాయి)

క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 201012లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

**తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్**

**హైదరాబాద్,జూలై19(వార్త వేదిక సూర్య):** మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీలో 2024



ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.

## బందోబస్తు మధ్య ఉప్పల్‌లో

# క్రికెట్ అసోసియేషన్ మీటింగ్

**అంబుడ్స్‌మెన్‌గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్‌గా కేసీ భాను ఎన్నిక**

**హైదరాబాద్,జూలై19(వార్త వేదిక సూర్య):** భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో రద్దైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ ఐఈఆ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఆఎః లో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు టెజరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీవల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించడం గమనార్హం.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండగ శుభాకాంక్షలు

### తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్)

### రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)



**సికింద్రాబాద్, జూలై 19(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయనా మీడియాతో మాట్లాడుతూ... ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి కుటుంబంలో మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.

## జలమండలి జనరల్ మేనేజర్ కలిసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 19(వార్త వేదిక సూర్య):** డివిజన్‌లో పలు ప్రాంతాల్లో నీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆమె వెంటనే మారేడ్ పల్లిలోని జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ వినోద్



కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిగ్గా పండుగ సమయంలో నీరు ఇవ్వకపోతే ఇబ్బందిగా మారుతుందని తెలిపారు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని జనరల్ మేనేజర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బోనాల పండుగ సాంస్కృతిక సమైక్యతకు ప్రతీక

### - ఏర్వ సరిత మహేష్ పద్మశాలి

### తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, సులేమాన్ నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎర్వ సరిత మహేష్ పద్మశాలి బోనాల పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ తమ కుటుంబానికి, సమాజానికి శాంతి, ఐక్యత, ఆరోగ్యం కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ పండుగ మన సంస్కృతి గొప్పతనాన్ని యువతకు తెలియజేసే గొప్ప అవకాశమని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఈ వేడుకల్లో ప్రజలందరూ భద్రతా నిబంధనలు మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల కూడా జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు.



## పలు సమస్యల మీద ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన కాలనీ వాసులు

**ఎల్ బి నగర్, జూలై 19(వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ పరిధిలోని విజయ గార్డెన్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పలు సమస్యల మీద మర్యాదపూర్వకంగా కలిశారు. దానిలో భాగంగా వరదనీరు పోవడానికి ఒక డ్రైన్ మరియు గతంలో నిర్మించిన డ్రైన్స్ ప్రస్తుతం సరిపోకపోవడం వల్ల డ్రైన్స్ నిండి కాలనీల యందు మురికినీరు ప్రవహిస్తోంది అని తెలిపారు.



చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అక్కడక్కడ నీరు నిల్చుండడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ కాలనీ యొక్క సమస్యలు నాకు గుర్తు ఉన్నాయని అతి త్వరలోనే మీ యొక్క కాలనీ నందు స్వయంగా పరిశీలించి మీ కాలనీ మరియు పక్క కాలనీవాసుల డ్రైన్స్ సమస్యలు తప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, నర్సింహాచారి, రాజేశ్వర్, సూర్యనారాయణ రెడ్డి, అనంత శర్మ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.







## శంషాబాద్ మండల మహిళా సమైక్యలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

### మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది : ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):** మహిళా స్వయం సహాయక బృందాలకు (మహిళా సమైక్యలకు) ఆర్థిక చేయూత అందించే లక్ష్యంతో, శంషాబాద్ మండలంలో శని వారం పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎస్.వి. గార్డెన్స్, పెద్ద షాపూర్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో 983 మహిళా సమైక్యలకు మొత్తం 90 లక్షల రూపాయల రుణ చెక్కులను అందజేశారు. రాజేంద్రనగర్ శాసనసభ్యులు తొలకంటి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను అందించి వారి వ్యాపారాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని మహిళలు మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జోజప్ప, డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని, స్థానిక ప్రజాప్రతినిధులు (ఎక్స్ జెడ్పీటీసి తన్వి రాజ్, చంద్రా రెడ్డి గారు), అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి 6వ వార్డులో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన

**సికింద్రాబాద్, జూలై 19(వార్త వేదిక సూర్య):** నిన్న కురిసిన భారీ వర్షానికి బోయిన్ పల్లి వార్డు 6 లోని మర్రి రాంరెడ్డి కాలనీలో ఉన్న నాలా చిన్నదిగా ఉండడంతో సీతారామ పురం,భారతీ ఎవెన్యూ, రామన్న కుంట చెరువు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవడంతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ వర్షపు నీరు బయటకు పంపే విధంగా, వర్షపు నీటితో వచ్చిన బురదను బయటకు ఎత్తిపోసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈరోజు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆ ప్రాంతాలను సందర్శించి పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్లుగా ఈ సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఈ దుస్థితి వచ్చిందని, ఎన్నో ఏళ్ల నుంచి అధికారం వెలగబెట్టిన వారు ఎందుకు ఈ సమస్యను పట్టించుకోలేదని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని చేపట్టడంతో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన భూములను తీసుకుని దాని పరిహారం కింద 303 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా ఆ నిధులు కంటోన్మెంట్ బోర్డుకే చెందే విధంగా జీవో ఇప్పించి ఆ నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేశారని, ఈ



ప్రాంత ఎంపీగా కూడా పనిచేసిన రేవంత్ రెడ్డి గారికి ఈ ప్రాంత సమస్యలు తెలిసి ఉండడంతో కంటోన్మెంట్ బోర్డు కు నిధులు లేవనే విషయం కూడా తెలిసినందున రాష్ట్ర ప్రభుత్వం రక్షణ శాఖకు చెల్లించాల్సిన 303 కోట్ల రూపాయలను కంటోన్మెంట్ బోర్డుకి వచ్చే విధంగా కృషి చేశారని, వచ్చిన 303 కోట్ల నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు అభివృద్ధి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేగా



నేను కూడా తీవ్రంగా కంటోన్మెంట్ బోర్డుపై ఒత్తిడి తీసుకు వస్తున్నానని తెలిపారు.

ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వాయిస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరత్,శ్యామ్యూల్ ,లికేష్,భాగ్యా రెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వాంబే కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పోర్టబుల్ యాంప్లిఫైయర్‌ను విరాళంగా అందజేసిన ప్రేమ్ కుమార్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, శనివారం లక్ష్మి గూడకు చెందిన ప్రేమ్ కుమార్ గౌడ్ ఒక పోర్టబుల్ యాంప్లిఫైయర్ ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ మాట్లాడుతూ, పాఠశాల అవసరాలను గుర్తించి పోర్టబుల్ యాంప్లిఫైయర్‌ను విరాళంగా అందజేసిన ప్రేమ్ కుమార్ కి మా అభినందనలు. ఈ ఉపకరణం ద్వారా పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు మరింత స్పష్టంగా, వినోదాత్మకంగా నిర్వహించడానికి సహకరిస్తుంది. విద్యార్థులకు ఇది ఉపయోగపడే విధంగా మేము వినియోగిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, పిల్లలకి మంచి వాతావరణం, మెరుగైన వనరులు అందించటం మన బాధ్యత. చిన్న సేవ అయినా పాఠశాలకు ఉపయోగపడితే అది నా ఆనందం. భవిష్యత్‌లో కూడా విద్యా రంగానికి సహాయపడేందుకు సన్నద్ధంగా ఉన్నాను అని తెలిపారు. ఉపాధ్యాయులు సి. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య , ఏఎపీసీ ఛైర్మన్ అందాలు ,స్థానిక నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.



## స్ఫూర్తి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సీఐ పరశురాం

### శాస్త్రియ్య ఆలోచనతో సామాజిక మార్పు కోసం, స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ల యాదయ్య

**ఘట్కేసర్, జూలై 19(వార్త వేదిక సూర్య):** శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని సిఐ పి. పరుశురాం అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో.. సామాజిక.. మార్పు కోసం





మనం కార్యక్రమం ద్వారా చేపట్టు పది అంశాలపై రూపొందించిన పోస్టర్ ను శనివారం ముఖ్య అతిథిగా సిఐ పి. పరుశురాం పాల్గొని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు పౌరులు సామాజిక బాధ్యత మరిచి, స్వార్థం తో జీవిస్తున్నారని అన్నారు. కళ్ళ ముందు ఏమిజరిగిన, తమ చుట్టు ఎలా ఉన్నా, ఎవరైన వచ్చి చేస్తే

అనార్థుల ఆకలి తీర్చడమే ముద్దు, 09) మూడ విశ్వాసాలను తరిమి కొడదాం. శాస్త్రీయ అభివృద్ధిని అందిపుచ్చుకుందాం. 10 బాలల హక్కుల పరిరక్షణ అను అంశాలపై క్షేత్ర స్థాయి నుండి ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తు ముందుకు వెల్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు మాట్లాడుతూ స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరోన సమయంలో



బాగుంటుంది, చేయాలి అనడం తప్ప తను ఏమి చేస్తున్నాను, తన బాధ్యత ఏమిటనేది మర్చి పోతున్నారని పేర్కొన్నారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. అంతకు ముందు వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ కుల మత వర్గ రాజకీయాలకు అతితంగా శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం నినాదంతో మన ఊరి బడులను మనం బాగు చేసుకోవాలని 01) మన బడులు మన బాధ్యత, సామాజిక చైతన్యం, 02) పర్యావరణాన్ని పదిలపరుద్దాం.. భవిష్యత్తుకు భరోసా నిద్దాం, 03) మద్యం మాదకద్రవ్యాల పై యుద్ధం, 04) సైబర్ నేరాలపై సమరం, 05) రోడ్డు ప్రమాదాల నివారణ, 06) ప్రకృతి సేద్యం, పెరటి,మిద్దెతోటలకు ప్రోత్సాహం,07) భారత రాజ్యాంగంపై అవగాహన, ఓటు హక్కు వినియోగం, 08) ఆహారం వృథా వద్దు,

నిరుపేదలకు నిత్యవసర వస్తులు పంపిణీ చేయడం, వరదల సమయంలో వరదలకు ఇండ్లు మునిగి పోయి ఆకలి దప్పిక లతో ఉన్న ఎంతో మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని, భారత రాజ్యాంగం విలువలను తెలిపే విధంగా గడప గడపకు మన భారత రాజ్యాంగం కార్యక్రమం ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, శాస్త్రీయ ఆలోచన కలిగిన వ్యక్తులు స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేపట్టు కార్యక్రమంలో భాగస్వామ్యం కావలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. జానకిరాం, ఎన్ ఎస్ఎస్ కో అర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూప, ఆర్గనైజేషన్ సభ్యులు మేకల సురేష్, వరికుప్పల లింగస్వామి, అనిల్ కుమార్, మీసాల రాజేష్ కుమార్, రాజు, నాగరాజు, చెన్నయ్య, నరేష్, దశరథ్, సాయి సూరజ్, తదితరులు పాల్గొన్నారు.





# అధికారుల ముందే.. అక్రమ ఇసుక డంపింగ్ యార్డ్ దందా

- పుట్టపాకలో ఇసుక డంపింగ్ యార్డ్ సీజ్ చేసిన ఎస్ఐ
- డంపింగ్ యార్డ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- చెరువులలో, వాగులలో.. ఇసుక కోసం తవ్వకాలు
- అర్ధరాత్రి వేళల్లో జోరుగా సాగుతున్న ఇసుక వాహనాలు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న తరుణంలో కొంతమంది ట్రాక్టర్ యజమానులు. ఇసుక దందా వ్యాపారులు మండలంలోని పుట్టపాక. వెంకంభావితండా ఏనాగండి .తండా. తూంబావి. జనగాం . వావిళ్ళపల్లి. తదితర ప్రాంతాలలో అధికారుల కండ్లుగప్పి రాత్రి సమయంలో నారాయణపురం మండలంలోని జానకమ్మ చెరువు అలియాస్ నవాబ్ చెరువు అనునిత్యం కొనసాగుతున్న అధికారులు ఎంఆర్ఓ పోలీస్ అధికారులు ఇరిగేషన్ అధికారులు వారి కనుల ముందే యదేచ్ఛగా సాగుతున్న పట్టించుకోకపోవడం వలన ఇసుక మాఫియా వ్యక్తుల వద్ద కాసుల గలగల. జోరుగా కొనసాగుతుంది గతంలో చాలాసార్లు పత్రికలలో వచినప్పటికీ నిముక్కు నీరెత్తకుండా ఎవ్వరించారు.

కొన్ని గ్రామాలలో ప్రజల సైతంగా పట్టుకొని అధికారులకు పట్టించిన శూన్యంగా మారింది స్థానిక చెరువులలో నుండి తెచ్చిన ఇసుకను గతంలో 3500 వరకు వేసేవారు కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన నాటి నుండి ఒకేసారి ట్రాక్టర్ ఓనర్లకు డంపింగ్ యార్డ్ ఓనర్లకు కాసులకుంట కురుస్తున్నాయి.

సామాన్య పేద ప్రజలు ఇల్లును నిర్మించుకోవాలంటే కష్టాలతో కూడుకున్న పనిగా మారింది డంపింగ్ యార్డులు చేసే వారి పైన అక్రమ ఇసుక రవాణా తరలించే వారి పైన ప్రభుత్వం అధికారులు నిఘా కేంద్రాల ద్వారా గుర్తించి వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### అక్రమంగా డంపింగ్ యార్డ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఎస్సై జగన్**

పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల రాకేష్ అక్రమంగా ఇసుకను డంపింగ్ చేసి అక్రమంగా ఇతర గ్రామాలకు తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై తన సిబ్బందితో ప్రదేశాన్ని సందర్శించి డంపింగ్ యార్డును సీజ్ చేసి అక్రమంగా తలచిన వ్యక్తిపై విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన పేదలకు అన్యాయం..

**మోత్కూరు, జూలై 19 (వార్త వేదిక సూర్య):** ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఇండ్లులేని పేదలందరికి ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర క్రిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇండ్లను ఎంపిక చేసి, అర్హులైన పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు.. శనివారం నాడు సిపిఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ సమావేశం పిట్టల చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా, గత ప్రభుత్వం అనుసరించిన విదానాలనే అమలు చేస్తుందని.. తద్వారా నాడు, బి.ఆర్.ఎస్. నేడు కాంగ్రెస్ పార్టీ కూడా అర్హులైన నిరుపేదలకు లబ్ది చేకూరడం లేదని విమర్శించారు.



ఈ పథకాలు నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లో ప్రజల సమక్షంలో అధికారులు చేయవల్సి ఉన్నా అందుకు భిన్నంగా అధికారంలో ఉన్న పార్టీ నాయకులు ఎంపిక చేయడంతో అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇల్లు లేని పేదలు తమకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కచ్చితంగా ఇల్లు,రేషన్ కార్డులు, పెన్షన్ వస్తాయనే నమ్మకంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పేద ప్రజలు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ను 51 ఓట్ల మెజార్టీతో గెలిపించారని వెంకట నర్సు గుర్తు చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చేలా చర్యలు చేపట్టాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక విద్యార్థులకు రోబోటిక్స్, ఏఐ అవగాహనా శిబిరం

**సంస్థాన్ నారాయణపురం,జూలై 19 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పుట్టపాక గ్రామంలో జడ్పీహెచ్ఎస్, హై స్కూల్‌లో రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) పై ఒక ఉత్సాహభరితమైన, ప్రేరణ కలిగించే అవగాహనా శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు రోబోలు, సెన్సర్లు, మరియు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు తాము స్వయంగా చిన్న రోబోలు నిర్మించడం, ముఖం మరియు శబ్దాన్ని గుర్తించే విధానాలను అర్థం చేసుకోవడం, మరియు సాంకేతికత వాస్తవ జీవితంలో ఎలా ఉపయోగపడుతోందో చూడగలిగారు. ఇది చాలా మంది విద్యార్థులకు ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానం తొలిసారి అనుభవించడం కావడం వల్ల వారి ఉత్సాహం మరియు ఆనందం స్పష్టంగా కనిపించింది. ఈ సెషన్ వారి సృజనాత్మక



ఆలోచనలను ప్రోత్సహించడంతో పాటు, సాంకేతిక రంగంలో ఎవరికైనా ఎదగాలన్న నమ్మకాన్ని కలిగించింది.

విద్యార్థులు పూర్తిగా పాల్గొన్నారు – జిజ్ఞాసతో ప్రశ్నలు అడిగారు, ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్నారు, ఇంకా తాము అభివృద్ధి చేయగల రోబో ఆలోచనలు కూడా పంచుకున్నారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమం తరగతిలో కలిగించిన స్ఫూర్తిని చూసి ఆనందం వ్యక్తం చేశారు మరియు ఈ ప్రయోగాత్మక పాఠాలను అభినందించారు. ఇటువంటి మరిన్ని శిబిరాలను మరిన్ని పాఠశాలల్లో నిర్వహించాలని, అలాగే ఆసక్తి ఉన్న పాఠశాలల్లో స్థిరమైన రోబోటిక్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నాల ద్వారా, సమాజంలోని ప్రతి మూల నుంచి వచ్చిన విద్యార్థులు నూతన ఆవిష్కర్తలు, నూతన సాంకేతిక నాయకులుగా ఎదగడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.

# చెత్త సేకరణలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం.. స్థానికుల ఆగ్రహం

**మోత్కూరు, జూలై 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని చెత్త సేకరణలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక అన్నెపు వాడ కాలనీలో గత 10రోజులుగా చెత్త సేకరణ నిలిచి పోవడంతో అక్కడి ప్రజలు త్రీవ ఇబ్బంది పడుతున్నారు. తద్వారా మోరీలు, శుభ్ర పర్చకపోవడంతో చేయకపోవడంతో దోమలు పెరిగిపోతున్నాయి ఇళ్లలో ఉన్నా చెత్తను బయట రోడ్లపై వేయ వద్దని అంటున్న మున్సిపల్ అధికారులు ఇండ్లలో చెత్తను ఉంచు కోవడం దోమలు పెరిగి తమకు ఇబ్బందులు కల్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో మోరీలు శుభ్రం చేయకపోవడం, చెత్త చెత్తచెదారం పేరుకుపోయి దోమలు ఉధృతంగా పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో అన్ని కాలనీలో సేకరించడంతోపాటు, మోరీలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఆందోళన చేయవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని



హెచ్చరిస్తున్నారు.

# రైతన్నకు కన్నీళ్లు మిగిల్చిన వర్షాలు...

### 35 ఎకరాల పత్తి చేను నష్టపోయిన రైతులు.

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(వార్త వేదిక సూర్య):** మండలం లో నిజనగామ గ్రామ పంచాయతీలోని ఆరెగూడెం గ్రామం లో గురువారం రోజున కురిసిన భారీ వర్షానికి రైతుల పత్తి పంట నీట మునిగిపోయింది. దాదాపు కొన్ని సంవత్సరాల తర్వాత ఇంత భారీగా ఈ గ్రామంలో వర్షం కురవడం జరిగింది. ఈ భారీ వర్షానికి భారీగా వరద ప్రభావం పెరిగి ఆరెగూడెం పరిధిలో గల మల్లేరు కుంట నిండి అలుగు పోయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల తర్వాత ఈ మల్లేరు కుంట నిండడంతో కుంట దగ్గర గల రైతుల పత్తి చేనులు దాదాపు 35 ఎకరాలు నీట మునిగాయి. అందులో వంగూరు లింగయ్య 3 ఎకరాలు, వంగూరు యాదమ్మ 2 ఎకరాలు, వంగూరు శ్రీనివాస్ 2 ఎకరాలు, ఒంగోలు ప్రభు 2 ఎకరాలు, వంగూరు దామోదర్ 2 ఎకరాలు, వంగూరు యాదగిరి 2 ఎకరాలు, వంగూరు శేఖర్ 2 ఎకరాలు, వంగూరు సతీష్ 2 ఎకరాలు, వంగూరు రామ్ 2 ఎకరాలు, వంగూరు లక్ష్మమ్మ 2 ఎకరాలు, వంగూరు యాదయ్య 2 ఎకరాలు, పర్షబోని నర్సింహ్మ 2 ఎకరాలు, ఎంపాల భక్కయ్య 2 ఎకరాలు, ఎంపాల రాములు 2





ఎకరాలు, ఎంపాల మల్లయ్య 2 ఎకరాలు, ఎంపాల యాదయ్య 2 ఎకరాలు, ఎంపాల రాజు 2 ఎకరాలు. ఈ అకాల భారీ వర్షానికి నీటమునిగిన పంట వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారు. మునుపెన్నడు ఇంత భారీగా ఈ గ్రామంలో వర్షం కురియలేదని అన్నారు. ఈ భారీ వర్షం కారణంగా మేము చాలా నష్టపోవుచున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టం నుండి ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని ఆ రైతులు వేడుకుంటున్నారు.






# బా.జ.పా. మండల మాజీ అధ్యక్షున్ని పరామర్శించిన ఊట్కూరి అశోక్

**మోత్కూరు, జూలై 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు బా.జ.పా. మండల మాజీ అధ్యక్షుడు దీటి సందీప్ తండ్రి కృష్ణయ్య మండలంలోని పొడిచేడు గ్రామంలో ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బా.జ.పా.జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ఆశోక్ గౌడ్ శనివారం నాడు పొడిచేడు గ్రామానికి చేరుకొని కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సందీప్ కుటుంబాన్ని ఆశోక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భాజపా మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంపల్లి గణేష్, జిల్లా నాయకులు దయ్యాల కుమారస్వామి, నర్సింగ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# 108 కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్

**మోత్కూరు, జూలై 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు, గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డగూడూరు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలను అందించాలని 108 ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం అన్నారు.



శనివారం నాడు ఆయన మోత్కూరు 108 కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బందికి పలు సూచనలు చేశారు. 108 అంబులెన్స్‌లో పరికరాలు రికార్డులు మందులను సలీం పరిశీలించారు. అదే విధంగా మండల ప్రజలు ఏలాంటి ఎమర్జెన్సీ వచ్చిన 108 కాల్ చేసి అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్ వైజర్ మహేష్, ఈ. ఎం..టి.తొంట భాస్కర్, పైలెట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబాని మర్యాద పూర్వకంగా కలిసిన టీజేయూ నేతలు

**ఆత్మకూరు (ఎం), జూలై 19 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాని ఆత్మకూరు మండల టీజేయూ అధ్యక్షులు గడ్డం నాగరాజు , గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలో పని



చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తెసుకెళ్లాలని కోరారు . ఆత్మకూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీర్ల ఐలన్న కి , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 19/07/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 31,88,975/-**

**శ్రీ స్వామి వారికి 580 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 29,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 75,200/- |
| కైంకర్యములు | - | ---- |
| సుప్రభాతం | - | 5,700/- |
| బ్రేక్ దర్శనం | - | 1,29,900/- |
| వ్రతాలు | - | 33,600/- |
| వాహన పూజలు | - | 6,900/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 51,000/- |
| పాతగుట్ట | - | 9,430/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,02,500/- |
| యాదఋషి నిలయం | - | 46,978/- |
| సువర్ణ పుష్పార్చన | - | 45,000/- |
| శివాలయం | - | 7,300/- |
| శాశ్వత పూజలు | - | 15,000/- |
| పుష్కరిణి | - | 300/- |
| ప్రసాదవిక్రయం | - | 7,12,260/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 15,782/- |
| ప్రసాద వితరణ | - | 1000/- |
| లీజస్ | - | 15,16,000/- |
| ఇతరములు | - | 35,825/- |











## బొడిగె బిక్షపతి గౌడ్‌ని పరామర్శించిన యేల్లంల సంజీవ రెడ్డి

**మోటకొండూరు, జూలై 19(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం కారణంగా ముత్తిరెడ్డి గూడెంలోని వారి నివాసంలో డాక్టర్ల సలహా మేరకు బెడ్ రెస్ట్ తీసుకుంటున్న బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి శనివారం ముతిరెడ్డి గూడెంలోని వారి నివాసంలో కలిసి పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెమూతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఓర్సు యాదగిరి, పంతుల భూపాల్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి, కళ్ళెం నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంన పదవ తరగతి (2024 - 25) సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాన్ని ఇంద్రియాల గ్రామ మాజీ సర్పంచ్ బండి




కృష్ణ గౌడ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి ఉన్నత లక్ష్యాలు సాధించాలని కోరారు. విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథం, నాయకులు పబ్బు యాదయ్య , గరిసె జంగయ్య , చింతల రామకృష్ణ , ధీరావత్ వెంకటేష్, ఉడుతల వాసుదేవ్ , ఎర్ర లక్ష్మణ్, ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, వందన, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పది వేలు ఆర్థిక సాయం

### మాజీ మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం

**నాంపల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాడు గ్రామంలో పులకరం సత్యనారాయణ గుండెపోటుతో మరణించడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మాజీ మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్ అతని పూలమాలవేసి వారి కుటుంబానికి పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం



జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు, మాజీ టెంపుల్ చైర్మన్ మేకల దేవేందర్, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులకరం వెంకటయ్య, వార్డు మెంబర్ నీల నరసింహ, కాశిరెడ్డి సుధాకర్, బట్టు గిరి, కాశిరెడ్డి మహేష్, నేతాల నరేష్, పులకరం అంజి, మేకల యాదగిరి, పులకరం నరేష్, పులకరం భాస్కర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గట్టుప్పల నూతన ఎస్సైగా సంజీవ రెడ్డి

**గట్టుప్పల, జూలై 19(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల మండల నూతన ఎస్సైగా సంజీవ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎస్సైగా ఉన్న గుత్తా గుత్తా వెంకట్ రెడ్డి నల్గొండ సీసీఎస్ కు బదిలీ అయ్యారు.నల్గొండ లో పనిచేస్తున్న సంజీవ రెడ్డి గట్టుప్పల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.





## నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**ఆత్మకూరు (ఎం), జూలై 19(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో హైస్కూల్ ఆవరణలో నూతనంగా ఎన్నికైనటు వంటి నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు దొంతరబోయిన మురళి కృష్ణ ,యాస మహేందర్ రెడ్డి అదేవిధంగా శివాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు మజ్జిగ నరేష్,తొండల అనిల్ గౌడ్ లను పోలీస్ అసోసియేషన్ ఆత్మకూరు (ఎం) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. నేతాజీ, శివాజీ యువజన మండలి సభ్యులు గ్రామంలో యువకులకు ఆదర్శ ప్రాయంగా ఉంటూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల స్వామి,సభ్యులు ఆరే వెంకన్న,తవిటి మచ్చగిరి ,మజ్జిగ లెనిన్,మాజీ నేతాజీ అధ్యక్షులు దొంతర బోయిన భాస్కర్, పోతగాని మల్లేష్,శివాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కలిసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) సంఘ నేతలు

**సికింద్రాబాద్, జూలై 19(వార్త వేదిక సూర్య):**
ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్ లు కల్పించాలని, మిగిలిపోయిన పండిట్లను అప్గ్రేడ్ చేయాలని, 10000ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్ట్‌లు మంజూరు చేసి బీఈడీ , డి ఎడ్ అర్హత కలిగిన వారికి ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, ఎస్జీటీ పోస్ట్ లో లోకల్ బాడీ మేనేజ్మెంట్ నందు పనిచేసి డీఎస్సీ 2024లో స్కూల్ అసిస్టెంట్‌గా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు పే ప్రొటెక్షన్ కల్పించాలని పాఠశాల విద్యా సంచాలకులు మరియు సెక్రటరియేట్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను ఆయనా క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు సమర్పించిన TUTF రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న. హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఆక గణేష్





## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**-క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది**

**-జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌నీ ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్**

**దేవరకొండ, జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు.

శనివారం కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్న మెంట్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర దృఢత్వం పెంపొం దుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, రమావత్ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ వాజిద్ పాషా,మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, గ్రామ అధ్యక్షులు పంగ లాలయ్య,జంగీర్, రాపర్తి శ్రీను, యాదగిరి , పంగ రామయ్య,బొడ్డుపల్లి యాదయ్య, పంది హరికృష్ణ, కావటి వెంకటేష్, కొర్ర బీమా, అఫ్రోజ్, నిర్వాహకులు పంగ మల్లేష్, చింటూ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.3500 కోట్లు చేరుకొనుటకు ప్రణాళికబద్ధంగా పనిచేయాలి

### ఈ ఖరీఫ్ సీజన్‌కు రూ.50 కోట్ల క్రాప్ లోన్లు ఇవ్వడానికి తీర్మానం

### నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం లో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్



చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ఖరీఫ్ సీజన్ కు రూ. 50 కోట్ల క్రాప్ లోన్లు ఇవ్వడానికి తీర్మానం చేశారు. అదేవిధంగా దీర్ఘకాలిక రుణాలను త్వరితగతిన ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో నాబార్డ్ వారి చేత బెస్ట్ పర్ఫార్మెన్స్ డిసిసిబి గా ఎన్నిక కాబడుటకు సహకరించిన పాలకవర్గానికి ధన్యవాదములు చెప్పారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ. 3500 కోట్లు చేరుకొనుటకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి , డైరెక్టర్లు గొంగిడి మహేందర్ రెడ్డి,గుడిపాటి సైదులు, పాశం సంపత్ రెడ్డి, ధనావత్ జయరాం , శ్రీమతి కోడి సుష్మ , ఎ లింగం యాదవ్ , పల్ల ప్రవీణ్ రెడ్డి , దొండపాటి రెడ్డి , రంగాచారి , వి అంజయ్య,బి శ్రీనివాస్ ,కె సైదయ్య ,జె శ్రీనివాస్ , కె వీరస్వామి, కే అరుణ , శ్రీ ఎం రామచంద్రయ్య, గిరిధర్ ,శ్రవణ్, డి సి ఓ పత్యా నాయక్, నాబార్డ్ డి డి ఎం వినయ్ కుమార్ , బ్యాంకు సీఈవో ఆర్ శంకర్ రావు , జి ఎం నిర్మల మరియు ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు నర్సింహ్మా మరణం తీరని లోటు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు నర్సింహ్మా అకాల మరణం చెందిన ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ, కత్తుల లక్ష్మయ్య, రాస మల్ల యాదయ్య, రత్తిపల్లి యాదయ్య,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉప్పల నాగరాజు, అధ్యక్షులు సింగం కృష్ణ,అంతటి స్వామి గౌడ్,చిలువేరు నరసింహ,చిలువేరు అంజయ్య(పాల),నవీన్ గౌడ్,ముస్తఫా ఖాన్,బోయిని నర్సింహ్మా అబ్బు, ఏపూరి శివయ్య,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనం బోనాలు

**- తోలకంటి ప్రేమ్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోలకంటి ప్రేమ్ గౌడ్ డివిజన్ ప్రజలకు బోనాల పండుగ సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు నిదర్శనం. మహా శక్తి అమ్మవారిని ఆరాధించే ఈ పవిత్ర సమయంలో ప్రతి ఒక్కరి ఇంటా శాంతి, ఐక్యత, ఆరోగ్యం, ఆనందం నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.



గ్రామాల్లో, బస్తీల్లో, కాలనీల్లో జరుపుకునే బోనాల ఉత్సవాలు సామూహికంగా మన మానవతా విలువలను బలోపేతం చేస్తాయి. ఈ పండుగ వేళ అన్ని వయస్సుల ప్రజలు ఒక్కటై ఆనందం పంచుకోవడం గర్వకారణం. అని చెప్పారు. అలాగే మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో నిర్వహిస్తున్న బోనాల ఏర్పాట్లు ప్రశంసనీయంగా జరుగుతున్నా యని, నిర్వాహకులకు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తపేట్ డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ సెక్రటరీగా భాగారి దామోదర్

**ఎల్ బి నగర్, జూలై 19(వార్త వేదిక సూర్య):**
ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ సెక్రటరీగా భాగారి దామోదర్ నియమితులయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్య




క్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్ బాయ్, ఇటుకల నాగేష్, గడ్డగుటి స్వామి ముదిరాజ్, యాదగిరి, యాడ వెంకటేష్ గుప్తా,జె లింగస్వామి, వినీత్, యాదగిరి, ఆవుల మల్లేష్, ఆయుబ్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు

**దేవరకొండ, జూలై 19 (వార్తా వేదిక సూర్య):** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి లోని సిమెంటు ఐరన్ హమాలి రేటు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు




నూనె రామస్వామి తెలిపారు. శనివారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో సిమెంట్ స్టీల్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గతంలో ఉన్నటువంటి రేట్లపై 16% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్లతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని కోరడం జరిగింది.

కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ షాప్‌ల యాజమాన్యం బుగ్గారం గోవర్ధన్,శివ, కుంచకురి నగేష్, చరణ్ మరియు ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి వెంకటయ్య,హమాలి యూనియన్ అధ్యక్షులు రామావత్ సోమ్లా, ఆర్ చందు, గన ,శివ, కిషన్, బాలు నందు, హాతిరం రాము ,శ్రీను, మోతిలాల్, శంకర్ ,రామ్దాస్, లాలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
నవంబర్ నాటికి నకిరేకల్ నూతన ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు.

## వనమహోత్సవం కింద గుంతల తవ్వకం, మొక్కలు నాటడం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):** కట్టంగూరు మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో బుధవారం నాటికి 50% గ్రౌండింగ్ పూర్తి కావాలని,



వనమహోత్సవం కింద సకాలంలో గుంతల తవ్వకం, మొక్కలు నాటడం పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):** మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లన్నీ గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మార్చి నెలలో మంజూరు



చేసిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఇప్పటివరకు కొన్ని గ్రౌండ్ కాకపోవడంపై ఆమె పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరైనా ఇల్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపకపోతే వారి నుండి ఇష్టం లేనట్టుగా రాతపూర్వకంగా తీసుకోవాలని, అలాంటి వారి జాబితాను రూపొందించి పంపించాలని చెప్పారు. రెండు ,మూడు రోజుల్లో మంజూరైన అన్ని ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులతో వివిధ స్థాయిలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు.

## ఘనంగా కనకదుర్గ కాలనీలో ఉద్యోగుల గోరింటాకు ఉత్సవాలు

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):** గోరింటాకు ఉత్సవంలో పాల్గొన్న మహిళలు పట్టణంలోని కనకదుర్గా కాలనీలో మహిళా ఉద్యోగులకు ఆధ్వర్యంలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూజలు నిర్వహించి గోరింటాకు తెచ్చి దంచి నిర్వహించి ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.



అనంతరం శ్రీదేవి శారీస్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా ఉన్నవారికి బహుమతులు అందజేశారు, కాలనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**తుర్కపల్లి, జూలై 19(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైనందిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినిలు ,ఉపాధ్యాయురాలు బోనాలను తయారుచేసి అమ్మవారికి సమర్పించి ఘనంగా బోనాలను చేసి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, రామ లీల, స్వీటీ రెడ్డి ,నవనీత, కవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.సీ రిజర్వేషన్ పట్ల బిజెపి కుట్ర, బిఆర్ఎస్‌ది కపట ప్రేమ

## కాంగ్రెస్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణలో విద్యా ఉద్యోగ,స్థానిక సంస్థలలో బి.సీ ల 42% రిజర్వేషన్ అమలులో బిజెపి కుట్ర పన్నుతుందని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. బిసి రిజర్వేషన్ అమలులో వివిధ పార్టీల అలసత్వాన్ని నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.

**రిజర్వేషన్ అమలులో బిజెపి ది దగా..**

**- పందుల సైదులు తెలంగాణ విద్యావంతుల వేదిక**

ఈ సందర్భంగా పందుల సైదులు మాట్లాడుతూ.. బీపీ మండల్ దగ్గర నుంచి మొదలుపెడితే నేటి వరకు బిజెపిది బీసీల పట్ల వ్యతిరేక వైఖరేనని వారన్నారు. బీజేపీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలన్నారు. బీజేపీ నేతలు బీసీలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లు ముస్లింలు ఉన్నందునే ఆమోదం తెలపలేదనడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో ముస్లింలకు బీజేపీ రిజర్వేషన్లు కల్పిస్తున్నది వాస్తవం కాదా.! అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంది వాస్తవం. ఏపీలో ఇండియా కూటమి ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నది నిజమే కథా.!

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ లు బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, 42 శాతం బీసీ రిజర్వేషన్లలోనే 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని ఆరోపించడం దారుణం అన్నారు.విద్యార్థి దశ నుండే రాంచందర్ రావు బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ..తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి..గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ నేటి వరకు ఆ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తూ..పైగా మత ప్రతిపాదికన రిజర్వేషన్లు ఉంటే మేము ఆమోదం తెలుపమని అవగాహనలేకుండా మాట్లాడడం వారి దివాలకోరుతనానికి నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్లలో కూడా ముస్లిం సమాజం ఉన్నదని, అదేవిధంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన చాలా రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రతిపాదికన అమలు చేస్తున్నారని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే. ఇది నిజమే కదా..! అన్నారు.బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు విద్యార్థి రాజకీయాలలో ఉన్నప్పుడు సామాజిక రిజర్వేషన్లు, అలాగే మండల కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆనాటి నుండి ఈనాటి వరకు బీజేపీ అధ్యక్షుడు రిజర్వేషన్లపై సానుకూల వైఖరితో ఉండకుండా ఇప్పటికి కూడా బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించడం బీజేపీ బీసీల వ్యతిరేకిగా మారిందనడానికి ఇది ఉదాహరణ అన్నారు.బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయడం లేదంటే..బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని బీసీలు భావిస్తున్నారన్నారు,




నిజంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఢిల్లీలో ధర్నా చేపట్టాలి, బీసీలకు బీఆర్ఎస్ పై ప్రేమ ఉంటే కులగణనలో పాల్గొనని కేసీఆర్, కనీసం ఢిల్లీలో అయిన దీక్ష చేయాలన్నారు.

**బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే ద్రోహులుగా నిలబెడతాం.**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్**

బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ద్వంద విధానం అవలంబిస్తున్నాయన్నారు.ఇక బీఆర్ఎస్ నేతలు గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉండి బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 22 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంలో భాగస్వామ్యంగా ఉండి బీసీలకు అన్యాయం చేసిన వీరే, ఈరోజు బీసీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడడం దయ్యాలు, వేదాలు వల్లించిన చందంగా ఉన్నాయన్నారు.

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో కేసీఆర్ దీక్ష చేయాలన్నారు.బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో ను అడ్డు కోవడానికి,ఆనాటి మండల్ కమీషన్ ఒత్తిడి మేరకు తీసుకొచ్చిన 27% రిజర్వేషన్ అడ్డుకోవడానికి ఏ విధంగానైతే కుట్రలు చేశారో నేడు కూడా అదే కుట్రలు చేస్తున్నారని అలాంటి కుట్రలను మానుకోవాలని హెచ్చరించారు.

తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇప్పటివరకు జరిపిన ప్రక్రియ ను స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ బిల్లును ఢిల్లీకి పంపి మౌనంగా ఉండకుండా తక్షణమే పెద్ద ఎత్తున బీసీ రిజర్వేషన్లు అమలు కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడంతో పాటు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పై ఉంధన్నారు. ఢిల్లీలో ఒత్తిడి పెంచకుండా ఆర్డినెన్స్ కు పరిమితం కావడం తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని వారన్నారు.అదే విధంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు లో అన్ని పార్టీలు బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్ గౌడ్ ,విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొగాకు రవికుమార్ యాదవ్ ,శ్రీకాంత్ ,మహేష్ ,మణికుమార్, రాములు,శివ,యాదగిరి ,ప్రభాకర్ ,నరసింహ ,మహేష్ ,పృధ్వి ,సాత్విక్, ప్రదీప్,పునేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కా.పజ్జూరు కృష్ణారెడ్డి స్ఫూర్తితో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఎం.డేవిడ్ కుమార్**

**సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు**

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
జులై 19, 2000 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సరసన పల్లిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరుడైన కామ్రేడ్ పజ్జూరు కృష్ణారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో నార్కట్పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, కామ్రేడ్ కృష్ణారెడ్డి సభ జరిపారు. అనంతరం సరసన పల్లి అమరవీరుల స్మారకా స్తూపం వద్ద రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణారెడ్డి పీడిత ప్రజల విముక్తి కోసం, దున్నేవానికి భూమి నినాదంతో పార్టీ ఇచ్చిన పిలుపునందుకొని సరసనాపల్లి ప్రాంతంలో దలకమాండర్ గా అజ్ఞాత జీవితం కొనసాగించాడని కొనియాడారు. నాటి నరహంతక చంద్రబాబు ప్రభుత్వం విప్లవకారుల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి సరసనాపల్లిలో సేదతీరుతున్న నిరాయుధులైన పజ్జూరు కృష్ణారెడ్డి దళంపై ఏకపక్షంగా దాడులు జరిపి ముగ్గురిని హత్య చేసిందని అన్నారు. కృష్ణారెడ్డి తో పాటు రాజు, భరత్ లు ప్రాణాలర్పించారని తెలిపారు. నాడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించి వేలాదిమంది విప్లవకారులను అత్యంత క్రూరంగా హత్య చేసిందని, 50 ఏళ్ల తర్వాత బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి "ఆపరేషన్ కగారు" పేరిట వేలాది ఎకరాల అడవులను అదాని, అంబానీలకు కట్టబెట్టడం కోసం అడవుల నుండి ఆదివాసీలను గెంటివేస్తున్నదని, అందులో భాగంగానే విప్లవకారులను







అత్యంత క్రూరంగా ఎన్కౌంటర్ల పేరిట హత్యలు గావిస్తున్నదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించకుండానే అత్యవసర చీకటి పాలనను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని తెలిపారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. నాజీ హిట్లర్ తరహాలో మోడీ పాలన కొనసాగితే హిట్లర్కు పట్టిన గతే మోడీ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కామ్రేడ్ కృష్ణారెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, దివాలా కోరు విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కృష్ణారెడ్డి అందించిన పోరాట చైతన్యంతో దోపిడీ లేని సమాజం కోసం ఉద్యమించాలని కోరారు. ఈ సభలో పజ్జూరు కృష్ణారెడ్డి జీవిత సహచరిని, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పి వై ఎల్ జిల్లా నాయకులు బి.వి చారి, అనిల్, వెంకన్న, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పోలె పవన్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ నాయకులు సిలువేరు జానయ్య, అంబటి వెంకటేశం, వేముల శంకర్, బూరుగు సత్తయ్య, కల్లూరి అయోధ్య, ప్రవీణ్, అశోక్ ,పిట్టల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఐ చేయూత పెన్షన్లన్ని తక్షణమే పెంచాలి.**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ.**

**దేవరకొండ, జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గ పట్టణం కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం హాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నియోజక వర్గ సమీక్ష సమావేశం మారుపాక గోపాల్ మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు.రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం నల్ల శ్రీకాంత్ జాంభవ్, శ్రీరామదాసు వెంకట చారి, రామేశ్వరి నల్ల చెన్నయ్య, బుజ్జ చిన్న, ఈదుల ఎల్లయ్య, వింజమూర్ కృష్ణ, కాశయ్య, పోలే మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 565 బైపాస్ రోడ్డు బాధితుల నిరసన

**నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే రోడ్డుపనులు ప్రారంభించాలి**

**నల్లగొండ, జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
జాతీయ రహదారి 565 పానగల్లు నుండి సాగర్ రోడ్డు వరకు, 14 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు, పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు పనులు ప్రారంభించాలని, 565 జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం, కో కన్వీనర్లు దోనాల నాగార్జున రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి లు కోరారు.
శనివారం గిరకబాయి గూడెం హౌసింగ్ బోర్డు మధ్యలో జాతీయ రహదారి 565 కాంట్రాక్టర్ క్యాంప్ ఆఫీస్ దగ్గర నిరసన తెలిపారు. క్యాంపు మేనేజర్ సత్యంతో పలు అంశాలు చర్చించారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వాసితులకు మంచి నష్టపరిహారం ఇప్పిస్తూ అందర్నీ సంతృప్తికరంగా మార్కెట్ రేటు కు అదనంగా ఇప్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కలెక్టర్, మంత్రి హామీ మేరకు సుమారు 14 కిలోమీటర్ల పరిధిలో 1250 మంది నిర్వాసితులు ఉన్నట్లు గుర్తించారని వారికి అందరికీ నష్టపరిహారం సంతృప్తికరంగా అందే



వరకు రోడ్డు పనులు నిలిపివేయాలని కోరారు. బహిరంగ మార్కెట్లో చాలా విలువ కలిగిన భూములు కోల్పోతున్నామని రోడ్డు నిర్మాణానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మాకు తగిన నష్టపరిహారం అందించి పనులు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం ఆ భూములలో పంటలు వేసుకోవడం జరిగిందని, భూమి నష్టం తో పాటు పంట నష్టం కూడా జరగకుండా బాధితులందరికీ పూర్తి నష్టపరిహారం అందించే లోపు పంటలు కూడా పూర్తయితాయని ఆ తర్వాత రోడ్డుపనులు ప్రారంభించాలని కోరారు.

**మేనేజర్ సత్యం హామీ**

రైతులందరికీ నష్టపరిహారం అందిన తరువాత రైతుల అనుమతితోనే రోడ్లు నిర్మాణం ప్రారంభిస్తామని అంతవరకు ఏ ఒక్క రైతు భూమిలో కూడా రోడ్డు వేయమని కాంట్రాక్టర్ క్యాంపు మేనేజర్ సత్యం హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 565 జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవ సలహాదారులు దండెంపల్లి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, కోశాధికారి కన్నయ్య, కమిటీ సభ్యులు బోజ్జ మహేష్, లింగారెడ్డి, ఊట్కూరి నారాయణరెడ్డి, యాదగిరిరెడ్డి, జగన్ నర్సిరెడ్డి కిరణ్ శ్రీనివాస్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### - మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి

**చౌటుప్పల్, జూలై 19(వార్త వేదిక సూర్య):** స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్ రామిరెడ్డి తెలిపారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 48వ రోజు చౌటుప్పల్ పురపాలక సంఘం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ ను కమిషనర్ వెంకట్ రామిరెడ్డి



ప్రారంభించారు. మహిళ సంఘాల సభ్యులు తయారు చేసిన అనేక రకాల హోమ్ ఫుడ్ ఐటమ్స్, సంఘాల సభ్యులు చేతుల మీదుగా తయారు చేసిన ఉత్పత్తులను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడవాలని, మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, ఇలాంటి కార్యక్రమాలు మహిళలలో ఉత్సాహం నింపుతాయని, వాళ్ళ ఉత్పతులు ఎక్కువ పబ్లిసిటీ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, టీఎంసి కవిత, ఆఫీస్ స్టాఫ్, ఆర్పీలు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన సైదులు గౌడ్

### డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పిసిసికి వినతి

**చౌటుప్పల్, జూలై 19(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి తనకు ఇవ్వాలని కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను పార్టీ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముప్పిడి సైదులు గౌడ్



కలిసి తన బయోడాటాను అందజేశారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా, మండల పార్టీ అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెస్ నాయకునిగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న తనకు బీసీ కోటాలో జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని సైదులు గౌడ్ పిసిసి అధ్యక్షుడిని కోరారు. తాము పరిశీలిస్తామని పిసిసి అధ్యక్షుడు చెప్పినట్లుగా సైదులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు ఉండాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిలాయిపల్లి కాల్వ నీటి సామర్థ్యం పెంచాలని ఆర్డీవో, ఈఈ, డీఈలకు వినతి

**చౌటుప్పల్, జూలై 19(వార్త వేదిక సూర్య):**
భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దగూడెం వద్ద గేట్లు లేక వృధాగా పోతున్న మూసి నీటిని అరికట్టి కాలువ లో నీటి సామర్థ్యాన్ని పెంచి రైతులను ఆదుకోవాలని కోరుతూ



రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈ ఈ, డీ ఈ లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తీరిక సంజీవరెడ్డి, నాయకులు ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, జక్కిడి గోపాల్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన శేఖర్, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులై 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

**చౌటుప్పల్, జూలై 19(వార్త వేదిక సూర్య):**
అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత నాలుగు సంవత్సరాలుగా వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, బోదకా లు, టిబి వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు పెన్షన్లకు అప్లై చేయడం జరిగిందని. అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగిన పెన్షన్లు సాంక్షన్ చేయడం లేదని. రాష్ట్రంలోని పేదలను అధికార పార్టీ ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న అతి గతి లేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లు




పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్, మాట్లాడుతూ ఈనెల 29న మంగళవారం రోజున లింగారెడ్డిగూడెంలో ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్క్ షాప్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అఖిల భారత మహాసభలలో కర్తవ్యాలను జిల్లాకు అన్వయించి. ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని, ప్రజా ఉద్యమాలపై ,సమస్యలపై, జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా వర్క్ షాప్ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ



సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ, చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు, చీరక అలివేలు, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, చికూరి ఈ దయ, తూర్పునూరి మల్లేశం, జంగయ్య, కొండే శ్రీశైలం, సిహెచ్ పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో

# గోరింటాకు మహోత్సవం...

### బహుమతుల పంపిణీ

**నల్లగొండ , జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవాన్ని శనివారం స్థానిక ఆర్యవైశ్య జిల్లా సంఘం భవనంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాసవి మాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన వందలాదిమంది మహిళలలకు తంబోలా గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరము.సామూహికంగా చెట్ల నుండి గోరింటాకును తీసుకువచ్చి, గౌరీ దేవి ముందు ఉంచి శాస్త్రక్తంగాప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌరీ పూజ అనంతరం సంప్రదాయబద్ధంగా గోరింటాకు నూరి, చేతులపై రకరకాల డిజైన్లలో పెట్టు కున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూఏ శుభకార్యం జరిగినా గోరింటాకు ను పెట్టుకోకుండా మహిళలు శుభకార్యాలు మొదలు పెట్టరని అన్నారు.గోరింటాకు వల్ల ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని, గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని చెప్పారు.



అందరం కలిసికట్టుగా ఉండి గోరింటాకు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు మానసికంగా ఎంతో ఊరట కలుగుతుందని చెప్పారు. ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుందని, అదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పట్టణ జిల్లా ఆర్యవైశ్య సంఘం, మహిళలు కాసం శోభారాణి, బండారు జ్యోతి, వనమా పద్మ, కొమిరిశెట్టి రమాదేవి ,గుబ్బ లీలారని, పెట్నకోట హరిత ,వనమా శోభారాణి ,లక్ష్మి శెట్టి పారిజాత, లకుమారపు సునీత ,సోమ హైమావతి, మురారి శెట్టి నందిని ,సోమా దీప్తి ,మిట్టపల్లి కలమ్మ, మురారి శెట్టి రత్నమాల, తల్లం కల్పన, మిర్యాల సౌభాగ్య, మురారి శెట్టి సునీత, తుంకునూరి సునీత, బండారు వాణి పాలారపు హేమలత, మిట్టపల్లి పవన్ ,వేలుపెల్లి పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గురుకుల పాఠశాల కళాశాలలలో ఆశ్రమ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి : ఏఐఎస్ఎఫ్

**యాదాద్రి భువనగిరి, జూలై 19(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలలో మౌనిక సదుపాయాలు కల్పించాలని మరియు హాస్టల్లో వార్డెన్లు అందుబాటులో ఉండాలని నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని జిల్లాలో గురుకుల పాఠశాలలలో జరుగుతున్న విద్యార్థుల మరణాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి




కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సాక్ష్యం హాస్టల్లో గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యాదాద్రి భువనగిరి జిల్లాలో సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు అందుబాటులో ఉండకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల కోసం సొంత భవనాలు నిర్మించి జిల్లాలో గురుకుల విద్యార్థుల మరణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని అన్నారు. విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్లను అధికారులను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి బన్నీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జులై 23న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ర్యాలీ

**నల్లగొండ, జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని, ఈనెల 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ , పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రిలు పిలుపునిచ్చారు.

శనివారం విద్యాసంస్థల కూడలి 60 అడుగుల రోడ్డులో బంద్ విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డీఈవో పోస్టులను భర్తీ చేయాలి, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలి, పెండింగ్ మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంతభవనాలను నిర్మించాలి, గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలి.

బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిల ను విడుదల




చేయాలి, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి, అని తథితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ కు విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పిడిఎస్ యూ నాయకులు పులుసు శ్రవణ్ కుమార్ , శివ, పిడమర్తి భరత్, అశోక్ అజయ్, వేణు గోపాల్,లెనిన్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి స్వచ్ఛందంగా ఆక్రమణ నిర్మాణాలు తొలగించుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్

**నల్లగొండ,జూలై 19 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న రోడ్ల విస్తరణలో ప్రజలు సహకరించి, వారి యొక్క రోడ్డు ఆక్రమణ కట్టడాలు ఆస్తులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ హమ్మద్ కోరారు. శనివారం బస్టాండ్ నుండి గొల్లగూడెం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మరియు మిర్యాలగూడ రోడ్లో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ రోడ్డు



విస్తరణలో కొన్ని కట్టడాలు తొలగించుకోకపోవడం వల్ల ఆలస్యం అవుతున్నాయని తెలిపారు వాటిని యజమానులు రెండు రోజులలో తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వడం జరిగింది, అవి తొలగిస్తేనే మరింత వేగవంతంగా పనులను పూర్తి చేయవచ్చని సూచించారు అదేవిధంగా మిర్యాలగూడ రోడ్ లో టియు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మిస్తున్న కల్వర్టు స్లాబ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులు ఆలస్యంగా జరుగుతున్నందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అనుకున్న ప్రకారంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట, డి వై.ఇ ఇ అశోక్, ఎ సి పి కృష్ణవేణి, టి పి ఓ సుకన్య, టి పి బి ఓ ఆఫీఫ్ రెహ్మాన్ తదితరులున్నారు.



# కుర్రకారు మతులు పోగొడుతున్న దివి

బిగ్‌బాస్ షోతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి దివి వద్య. బిగ్‌బాస్‌కు ముందు 'మహర్షి', 'గాడ్ ఫాదర్' వంటి సినిమాల్లో నటించినా రాని గుర్తింపును, కేవలం ఒక్క రియాలిటీ షోతో దక్కించుకుంది. దివి సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటుంది. తన సినిమా విశేషాలను, వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. దివిని ఫాలో అయ్యే వారి సంఖ్య కూడా గణనీయంగా ఉంది. తాజాగా, ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఫొటోల్లో తన నడుము అందాలతో పాటు ఎద అందాలు కనిపించేలా ఇచ్చిన ఫోజులు హైలెట్ అయ్యాయి.

ఆకర్షణీయమైన ఫొజులతో కుర్రకారు మతులు పోగొడుతోంది. దివి అందాల ఫొజులు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. దివి డ్రెస్సుపై నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.



# కేరళలో మెగా 157 కీలక సన్నివేశాలు

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ ఆ%వీవస్త్రు%157 షూటింగ్ కేరళలోని కొన్ని అద్భుతమైన ప్రదేశాలలో జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. టీం ప్రస్తుతం ఒక పాటను చిత్రీకరిస్తోంది. చిరంజీవి, నయనతారలపై ఓ కలర్‌ఫుల్, మెలోడియస్ మాంటేజ్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సెసిరోలియో అద్భుతమైన సాంగ్ ని కంపోజ్ చేశారు. పెళ్లి సందడి నేపథ్యంలో జరగుతున్న ఈ పాట పూర్తిగా జాయ్‌ఫుల్, సెలబ్రేటరీ మూడ్‌లో సాగుతుంది. అలాగే కొన్నికీలకమైన సీన్లను కూడా ఈ షెడ్యూల్‌లో షూట్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్ షూటింగ్ జూలై 23కి పూర్తవుతుంది. ఇటీవల రిలీజ్ చేసిన ప్రోమోలో చిరంజీవి వింటేజ్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. దర్శకుడు అనిల్ రావిపూడి స్టైల్‌కి తగ్గట్టుగా షూటింగ్ స్పీడుగా, ప్లాన్డ్‌గా జరుగుతోంది. సినిమా మంచి నస్టాల్జిక్ ఫీల్‌తో ఉండబోతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే 'హరి హర వీరమల్లు' : నిర్మాత ఎ.ఎం. రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది చిత్ర బృందం. జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



### హరి హర వీరమల్లు సినిమా ఎలా ఉండబోతుంది?

17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము.

### హరి హర వీరమల్లు ప్రయాణం గురించి చెప్పండి?

నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్ తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. బాగా ఆలస్యమవవడంతో సినిమా ఎలా ఉంటుందోననే అనుమానాలు కొందరు వ్యక్తం చేశారు. అయితే ట్రైలర్ తో అందరి అనుమానాలు పటాపంచలు అయ్యాయి. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.

### సినిమాని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ముందే అనుకున్నారా?

మొదట రెండు భాగాలని అనుకోలేదు. సినిమా అనేది వినోదంతో పాటు, సందేశాన్ని అందించాలనేది నా భావన. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. వీరమల్లు అనేది చారిత్రక నేపథ్యమున్న కథ. ఇలాంటి గొప్ప కథలో సందేశం ఉంటే.. ఎక్కువమందికి చేరువ అవుతుందని భావించాము. అలా చర్చల్లో కథ స్పాన్ పెరిగింది.

### తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నారా?

జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము.

### పవన్ కళ్యాణ్ గారితో మీ అనుబంధం గురించి?

ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పేరుకి మూడు సినిమాలే కానీ.. మా మధ్య 25 సంవత్సరాల అనుబంధం ఉంది. పవన్ కళ్యాణ్ గారిని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. ఓ నటుడిగా కంటే కూడా మంచి ఆశయాలున్న మనిషిగా ఆయన నాకు ఎక్కువ ఇష్టం. సమాజం గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారు. ఖుషి సమయంలో ఆయన ఆలోచన విధానం చూసి ఆశ్చర్యపోయాను. అది ప్రేమ కథా చిత్రం అయినప్పటికీ.. ఓ సన్నివేశంలో రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, లాలా లజపత్ రాయ్ వంటి గొప్ప వ్యక్తుల పేర్లు చెప్పారు. అలాగే ఒక పాటలో దేశభక్తిని చాటుకున్నారు. సినిమాల్లో చూపించే ఇలాంటి విషయాలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి. హరి హర వీరమల్లు కూడా విజయవంతమైన చిత్రంగా నిలవడమే కాకుండా, ప్రేక్షకుల్లో ఆలోచన కలిగిస్తుంది.

### పవన్ కళ్యాణ్ జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. ఆ ఒత్తిడి ఏమైనా మీపై ఉందా?

ఒత్తిడి ఖచ్చితంగా ఉంటుంది. అయితే ఆ ఒత్తిడిని మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.

### సినిమా ఆలస్యమైంది కదా.. పవన్ కళ్యాణ్ గారి సహకారం ఎలా ఉంది?

పవన్ కళ్యాణ్ సహకారం లేకుండా ఇంత భారీ చిత్రాన్ని రూపొందించడం సాధ్యం కాదు. పవన్ గారంటే నాకెంత ఇష్టమో.. అలాగే నేనంటే కూడా ఆయనకి ఇష్టం. మేకర్ గా నన్ను గౌరవిస్తారు. పవన్ గారు పూర్తి సహకారం అందించారు కాబట్టే.. ఈ సినిమా ఇంత గొప్పగా తీయగలిగాము. అలాగే టీం అందరూ ఎంతో సహకరించారు. అందరం కలిసి ఎంతో కష్టపడి ఈ సినిమాని పూర్తి చేశాము.

### మీ కుమారుడు జ్యోతికృష్ణ గారి గురించి?

మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



# 'కిల్లర్' పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

మల్టీ టాలెంటెడ్ సూపర్‌స్టార్ ఎస్‌జె సూర్య పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకునిగా రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం టైటిల్ "కిల్లర్". ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు.

ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని V. C. ప్రవీణ్, బైజు గోపాలన్ కలిసి నిర్మిస్తున్నారు కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. మేకర్స్ కిల్లర్ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. ఎస్.జె. సూర్య బ్లాక్ కోటు ధరించి షాట్ గన్ పట్టుకుని స్టయిలీష్ గా కనిపించిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. మరో పోస్టర్ లో ఒకవైపు చేతిలో గన్ పట్టుకుని, రెడ్ డ్రెస్‌లో ఉన్న ప్రీతి అస్రాని ని భుజాన ఎత్తుకున్న లుక్ చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్స్ సినిమా పై చాలా క్యురియాసిటీ క్రియేట్ చేశాయి.

అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె. సూర్యా – ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాల్లో కలిసి పనిచేశారు.

# "రాజు గాని సవాల్" ట్రైలర్ లాంచ్

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా "రాజు గాని సవాల్". ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. శుక్రవారం "రాజు గాని సవాల్" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ – లి "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు గెస్ట్ గా రావడం హ్యాపీగా ఉంది. ఈ మూవీ ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నేను కెరీర్ ప్రారంభించిన కొత్తలో కలిసిన సినిమా మీద ప్రేమ ఉన్న ముగ్గురు వ్యక్తులు బాపిరాజు గారు, సునీల్ కుమార్ రెడ్డి గారు, రవీందర్ రెడ్డి గారు. ఈ అమ్మాయి బాగుంటుందని నాకు మొదటి సినిమా అవకాశం ఇచ్చారు ఈ ముగ్గురు. "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు మీరు వస్తారా అని బాపిరాజు గారు అడిగినప్పుడు తప్పకుండా వస్తా సార్ అని



చెప్పాను. బాపిరాజు గారు సినిమాను సినిమాను రూపొందించడమే కాదు ప్రేక్షకుల దగ్గరకు రీచ్ అయ్యేలా చేస్తారు. "రాజు గాని సవాల్" సినిమా సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ మూవీ రిలీజ్ కోసం నేనూ ఎదురుచూస్తున్నా. అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**